మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం

బుధవారం, నవంబర్ 29, 2023 పేజీలు :




### కేసీఆర్ ఏ ముఖం పెట్టుకొని

# వరంగల్‌కు వచ్చాడు ?

- నియోజకవర్గ అభివృద్దే నాలక్ష్యం
- భూ కబ్జాలు, గుండాయిజం ఉండదు
- అభివృద్ధి గురించి ప్రశ్నిస్తే కాంగ్రెస్ కార్యకర్తలపై దాడులు
- వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్
- ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ, నవంబర్ 28, మనం న్యూస్ :** హనుమకొండ విశాల్ భవన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ముందుగా నేను మిమ్మల్ని వ్యక్తిగతంగా కలవనందుకు క్షమించండి, డిసెంబర్ 1 నుండి మీ అందరినీ కలుస్తాను, ఒక స్వతంత్ర అభ్యర్థి తన ప్లాట్‌ను ప్రస్తుత ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ బృందం ఆక్రమించడాన్ని చూసి చాలా బాధపడ్డాను బీఆర్ఎస్‌తో బీజేపీ చేతులు కలపడం చాలా బాధాకరం, నియోజకవర్గ అభివృద్ధికి మాత్రమే కృషి చేస్తానని, భూకబ్జాలు ఉండవని, గూండాయిజం ఉండదని హామీ ఇస్తున్నాను, డిసెంబర్ 3 నుంచి నియోజకవర్గ ప్రజలందరు ప్రశాంతంగా నిద్రించవచ్చని హామీ ఇస్తున్నాను.కేసీఆర్ ఏ మొఖం పెట్టుకొని వరంగల్ కు వచ్చాడు, గత 10 సంవత్సరాల నుండి అమలు చేయని హామీలు ఇప్పుడు ఏం చేస్తాడు, కేవలం ఎన్నికల దృష్టిలో పెట్టుకొని అమలుకు నోచుకోని హామీలు, ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఎన్నికలు అయిపోగానే ముఖం చాటేస్తారు, రింగ్ రోడ్ ? ఏది మాస్టర్ ప్లాన్ రెడీ అయ్యాక కూడా ఇంకా రిలీజ్ చేయ్యకుండా అడ్డుకున్నారు. ప్రజలు ఎవ్వరు మీ మాట వినే పరిస్థితి లేదు, హన్మకొండలో ఎమ్మెల్యే వినయ్ భాస్కర్, అతని అనుచరులు నగరంలో విపరీతంగా భూకబ్జాలు చేసారు, సెటిల్ మెంట్ల పేరుతో భూములు ప్రజలను భయభ్రాంతులను చేసి భూములు లాకుంటున్నారు. నాలుగు సార్లు ఎమ్మెల్యే గా ఉండి ప్రజలకు ఏం చేసావు ? నగర అభివృద్ధి కుంటుబడింది, కమీషన్లకు కక్కుర్తి పడి కాంట్రాక్టర్లను పనులు చేసుకోనివ్వకుండా వరంగల్ నగర అభివృద్ధిని అడ్డుకున్నాడు. అభివృద్ధిపై నిలదీస్తే మా కార్యకర్తలపై దాడులకు చేసి భయభ్రాంతులను చేసున్న ఈ ఎమ్మెల్యే మనకు అవసరమా ? ఇలాంటి ఎమ్మెల్యే మనకు అవసరమా ? ప్రజలు విద్యావంతులు మేధావులు మీరు గమనించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే మనమందరం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అప్పుడే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ నాయకులు, తొగరు జగన్మోహన్ రెడ్డి, నల్లా మహాత్మ తదితరులు పాల్గొన్నారు.

### పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి దయాకర్ రావు

# కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నాడు

**-టీపీసీసీ సభ్యురాలు నియోజకవర్గ ఇన్చార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి**





**పాలకుర్తి, నవంబర్ 28, మనం న్యూస్ :** నియోజకవర్గం లో జరిగేది కురుక్షేత్ర యుద్ధమని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపుకు మంగళవారం భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. వేల సంఖ్యలో ప్రజలు తరలివచ్చి వారిని ఆశీర్వదించారు. భారీ జనసందోహం చూసి, దయాకర్ రావు పెట్టిన ఇబ్బందులను గుర్తుకు చేసుకుని ఝాన్సీ రెడ్డి భాగోద్వానికి గురైనారు. నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబం పై చూపించిన అభిమానమును నియోజకవర్గం ప్రజలను మరువలేనని, నాకు పౌరసత్వం రాకుండా బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలు కోట్లు పెట్టి అడ్డుకున్నారని, నా కుటుంబం పై తప్పుడు కథనాలు రాయించారని మండిపడ్డారు. మంత్రి దయాకర్ రావు రోజుకో కేసు, రోజుకో ఎత్తుగడవేసి ఇబ్బందులకు గురి చేశాడని, రోజుకో గండం, రేపు మరొక గండం, ప్రాణగండం వరకు తీసుకొచ్చిన కూడా పాలకుర్తి ప్రజల కోసం భరించామన్నారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన ప్రజల అభిమానంతో మేమే గెలుస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నా బిడ్డ లాంటి

-మిగతా 2లో

# పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం

- స్వేచ్ఛాయుత, ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి
- కలెక్టర్ పి ప్రావీణ్య



**వరంగల్, నవంబర్ 28, మనం ప్రతినిధి :** పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావీణ్య పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వరంగల్ జిల్లా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణపై తీసుకుంటున్న చర్యలు, జిల్లా వ్యాప్తంగా ఓటర్స్ వివరాలు పోలింగ్ స్టేషన్స్ లొకేషన్స్, ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్, ఈవిఎం కమిషనింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాలు పిఓ, ఓపిఓ, వివరాలు రిజర్వ్ లో ఉన్న బియు, సియువివి ఫాట్స్, కంట్రోల్ రూమ్ ఫిర్యాదులు ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ నిర్వహణ సర్వీస్ ఓటర్స్ వీడియో కెమెరా వెబ్ కాస్టింగ్ సిసి టీవీ డిస్ట్రిబ్యూటింగ్ రిసెప్షన్ కౌంటింగ్ సెంటర్స్ పోలింగ్ నిర్వహణ ప్రదేశాలకు 144 సెక్షన్ అమలు చేయుట పూర్తి సమాచారాన్ని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రావీణ్య వివరించారు.మంగళవారం సాయంత్రం 5 గంటలకు నుండి ఎన్నికల ప్రచారం ముగిసిందని తెలిపారు. ఇక ఎలాంటి ప్రచారానికి తావులేదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ఎటువంటి సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. 'స్థానికేతరులు నియోజకవర్గాలను వదిలి వెళ్లాలని, సోషల్ మీడియాలోనూ ప్రచారం నిషిద్ధం. టీవీలు, రేడియోలు, కేబుల్ నెట్‌వర్క్‌ల్లో ప్రచారం నిషిద్ధం. అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో అవకాశం ఉందని, ప్రచారానికి సంబంధించి ఎలాంటి ప్రదర్శనలు చేయరాదని, పోలింగ్ ముగిసిన అరగంట తర్వాత వరకు ఎగ్జిట్ పోల్స్ నిషేధం. ఓటరు స్లిప్పుల్లో పార్టీల గుర్తులు, అభ్యర్థుల పేర్లు ఉండకూడదన్నారు. పోలింగ్ స్టేషన్లలో మొబైల్ అనుమతి లేదు' అని కలెక్టర్ వెల్లడించారుఎన్నికల పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టామని అన్నారు. ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని అన్నారు. ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరగకుండా నిత్యం ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి బృందాలతో అను నిత్యం పర్యవేక్షించడం తో పాటు ప్రతి మండలానికి క్విక్ రెస్పాన్స్ టీం లను నియమించడం జరిగిందన్నారు.వరంగల్ జిల్లాలో 791 పోలింగ్ స్టేషన్లో 756608 ఓటర్స్ ఉన్నారని 401 లొకేషన్స్ ఉన్నాయని తెలిపారు. ఓటర్ గుర్తింపు కార్డ్స్ 94289 గాను ఇప్పటివరకు 94285 పంపిణీ చేశామని ఓటర్ ఇన్ఫర్మేషన్

-మిగతా 2లో

## కొండా సురేఖను భారీ మెజారిటీతో గెలిపించాలి

### -మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు




వరంగల్, నవంబర్ 28, మనం న్యూస్ : వరంగల్ తూర్పు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొండా సురేఖ ను భారీ మెజారిటీతో గెలిపించాలని మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు తూర్పు నియోజకవర్గ ప్రజలను కోరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాజీ మేయర్ గుండా ప్రకాష్ రావు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కొండా సురేఖ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కొండా సురేఖ గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన అనుభవం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే తూర్పు మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు వివరించారు. మహిళలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్ ప్రయాణ సౌకర్యం కలదు అని, అలాగే నిత్య అవసరం అయిన గ్యాస్ ధర 500 కే ఇస్తుంది అని, బిసి డిక్లరేషన్, మైనారిటీ డిక్లరేషన్ ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అలాగే నిరుద్యోగుల కొరకు జాబ్ క్యాలెండర్ రూపొందించింది అని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, వరంగల్ తూర్పు నుండి కొండా సురేఖకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపియ్యాలని గుండా ప్రకాష్ రావు కోరారు.

## ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



వాజేడు, నవంబర్ 28, మనం న్యూస్ : ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వాజేడు మండల స్థానిక ఎస్సై చల్లా వెంకటేశ్వరరావు అన్నారు. మండల పరిధిలో గల కొంగల గ్రామంలో సోమవారం ఉదయం కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి అక్కడి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ ఓటు దాని ప్రత్యేకత గురించి వివరించారు. ఎటువంటి ప్రలోభాలకు భయపడకుండా ఇష్టమైన నాయకుడిని ఎంచుకోవాలని ఎవరైనా ఎలక్షన్ నియమాలను ఉల్లంఘించినట్లయితే సి విజిల్ అప్లికేషన్ ద్వారా ఎలక్షన్ కమిషన్ కు ఎలా ఫిర్యాదు చేయాలో వివరించారు. అనంతరం గ్రామాలలో కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని, అపరిచితులకు ఆశ్రయం కల్పించొద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్, సిఆర్పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రికి స్వాగతం పలికిన రావు పద్మ



హనుమకొండ, నవంబర్ 28, మనం న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం హనుమకొండ నగరానికి విచ్చేసిన కేంద్ర మంత్రి సాధ్వి నిరంజన్ జ్యోతి కి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ మంగళహారతి ఇచ్చి స్వాగతం పలికారు.

# మావోయిస్టు యాక్షన్ టీం కదలికలపై నిఘా



వాజేడు, నవంబర్ 28, మనం న్యూస్ : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ప్రారంభమైన దగ్గర నుండి బూటకపు ఎన్నికలను బహిష్కరించాలని మావోయిస్టు పార్టీ కమాండర్లు ప్రకటనలు విడుదల చేయడంతో తెలంగాణ పోలీస్ కట్టుదిట్టమైన భద్రతతో మావోయిస్టు కదలికలపై డేగ కన్నేసి ఉంచారు. కాగా ఎన్నికలు సమీపిస్తున్న వేళ భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, పెద్దపల్లి, డివిజన్ కమిటీకి చెందిన కొంతమంది మావోయిస్టు యాక్షన్ టీం సభ్యులు సరిహద్దు ప్రాంతాలలో గోదావరి తీర గ్రామాలలో అల్లర్లు సృష్టిస్తారనే విశ్వసనీయమైన సమాచారంతో వారి కదలికలపై డ్రోన్ కెమెరాలతో నిఘా వర్గాలు పనిచేస్తున్నాయి. కాగా ములుగు జిల్లా వాజేడు మండలం అటు గోదావరి నది పరివాహ ప్రాంతం, చత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడంతో మండలం పోలీస్ అధికారులు వరుస వాహన తనిఖీలతో కార్డెన్ సెర్చ్ లతో భద్రత పటిష్టం చేశారు. కాగా మంగళవారం స్థానిక ఎస్సై చల్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సరిహద్దు ప్రాంతాలలో డ్రోన్ కెమెరాలతో ఏరియల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేస్తూ మండల ప్రజలు అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించొద్దని ఎవరైనా అనుమానాస్పదంగా సంచరించినట్లయితే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా మావోయిస్టు పార్టీ యాక్షన్ టీం సభ్యుల ఫోటోలను ప్రజలు గుర్తించే విధంగా మండలంలో జన సమూహం గల ప్రతి చోట గోడ పత్రికలను అతికించారు.

# గులాబీమయమైన పరకాల

**-ధర్మన్నకి జై కొట్టిన పరకాల ప్రజలు..**
**-గుండాలకు పరకాలలో చోటు లేదు..**
**-పరకాల నియోజకవర్గాన్ని ప్రజల సహకారంతో ఎంతో అభివృద్ధి చేసుకున్నాం..**
**-గ్యారెంటీ అంటే పేదోడి బతుకులు మార్చాలి, బాండ్ పేపర్ కాదు..**
**-పరకాలలో భారీ ర్యాలీ నిర్వహించిన చల్లా ధర్మారెడ్డి**



పరకాల, నవంబర్ 28, మనం న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వేలాది సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ర్యాలీలో పాల్గొని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గానికి ప్రజల సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకున్నాం. పరకాల ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ ను సిఎం కేసీఆర్ సహకారంతో సాధించుకున్నాం. దేశంలో అతిపెద్ద వస్త్ర పరిశ్రమను మన పరకాల నియోజక వర్గంలో ఏర్పాటుచేసుకుని సుమారు లక్ష మందికి ఉపాధి కల్పించు కోనున్నట్లు తెలిపారు. దేశంలో కాంగ్రెస్, బిజెపి పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో మన తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు లేవన్నారు. వారి పాలన చేస్తున్న రాష్ట్రాలలో రూ 600 కంటే ఎక్కువ పెన్షన్ ఇవ్వలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చెప్తున్న దొంగ గ్యారెంటీలను ప్రజలు నమ్మరని అన్నారు. బాండ్ పేపర్, దొంగ ప్రమాణాలు చేసిన నమ్మే రోజులు పోయాయని అన్నారు. సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా రూ 3000 పెన్షన్ ఇస్తూనే ముందు రోజుల్లో 5000 అందిస్తామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో రైతు బంధు లేదు మన రాష్ట్రంలో తప్ప రైతులకు బరోసా కల్పిస్తూ వారికి అండగా నిలిచి పంట పెట్టుబడి సహాయం అందిస్తున్న నాయకుడు కేసీఆర్. ప్రతి నిరుపేద కుటుంబానికి రూ.5 లక్షల రూపాయల బీమా, తెల్ల రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందిస్తాం.

దళిత బంధు విషయంలో ప్రతిపక్ష పార్టీల మాటలువిని ఆందోళన పడొద్దని, విడతల వారికి అందరికీ దళిత బంధు వర్తింప చేస్తామని తెలిపారు. డిసెంబర్ 15 వ తేదీన ప్రారంభించనున్న కైటెక్స్ కంపెనీ లో 11,000 ఉద్యోగాలు ఇస్తున్నామని ఇందులో మహిళలకు, యువతకు ప్రధాన ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.యువత భవిష్యత్ కు బాటలు వేస్తానని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడిన కాంగ్రెస్, బీజేపీ పార్టీల నాయకులు గ్రామాల్లో ఓట్లకోసం వస్తె తెలంగాణకు ఏమిచేసారో చెప్పాలని నిలదీయాలని అన్నారు. నర్సంపేట, హనుమకొండలో చెల్లని మనిషి పరకాలలో ఎలా చెల్లుతాదని అన్నారు. పరకాల నియోజకవర్గం అంటే నాకు ఇష్టంలేదని బలవంతంగా వచ్చానని చెప్పిన రేవూరి మాటలు ప్రజలు విన్నారని అన్నారు. గడిచిన పది ఎండ్లు బలగం పెంచుకున్న మీ కష్ట నష్టాల్లో మీకు తోడుగా ఉన్నాను. మీసాలు తిప్పినోడు, తొడలు కొట్టినోడు ఇప్పుడు ఎక్కడ ఉన్నాడు...? మోదీ అధికారంలోకి రాగానే నల్లధనం వెనిక్కి తీసుకువస్తామని, ఆ నల్లధనం ప్రతి ఒక్కరికి రూ.15 లక్షలు ఇస్తామని ఆ పైసలు ఎక్కడికి వెళ్ళారు అని ప్రశ్నించారు. ఎన్నికలు రాగానే దొంగ వాగ్దానాలు చెప్పడం ఆ రెండు పార్టీలకు అలవాటేనని అన్నారు. నేడు రాష్ట్రంలో కేసీఆర్ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేసాం...మీ కొడుకుగా మీ కుటుంబ సభ్యుడిగా గడిచిన 10 ఏండ్లలో ఉన్నాను.. రేవూరి గుండాలను వెనక పెట్టుకొని తిరుగుతున్నాడు. ఆనాడు నీళ్లు లేక ఇబ్బంది పడ్డ రోజులు మరవకూడదని, నేడు మీ గడప దగ్గరకు గోదావరి నీళ్లు వచ్చాయి. బీజేపీ అధికారంలోకి వచ్చాక నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి, ప్రతి పేదవాడికి ఆరోగ్య పరమైన సమస్యలు కోసం రూ 15 లక్షల రూపాయల వరకు ప్రభుత్వమే భరిస్తుంది.

మరోసారి ఆశీర్వదించండి నియోజకవర్గానికి మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



టేకుమట్ల, నవంబర్ 28, మనం న్యూస్ : టేకుమట్ల మండలంలోని బుర్నాపల్లి గ్రామానికి చెందిన ముంజల రాములు వయసు (55) అనే వ్యక్తి అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం మూడు ఎకరాల వ్యవసాయ భూమి కలది అందులో ఎకరా 30 గుంటలు వరి పొలం, ఎకరా 10 గుంటల పత్తి చేసు వేశారు. ఈ సంవత్సరం అకాల వర్షాల వలన వాగులు ఉప్పొంగి వారి పంట నీటి మట్టం కాగా పత్తి పంట సరిగా దిగుమతి కాకపోవడంతో అప్పుల బాధతో మనస్థాపానికి గురై ఈనెల 27 న మధ్యాహ్నం ఎవరు లేని సమయంలో ఇంట్లో గడ్డి మందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి వైద్యం కొరకు చిట్యాల ప్రభుత్వ వైద్యశాల తీసుకువెళ్లారు. మెరుగైన వైద్యం కోసం హనమకొండ ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మరణించినట్లు కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిపారు. భార్య ముంజల పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టేకుమట్ల ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు.

## బంగారు పద్మాలతో పూజలందుకున్న బుగులు వెంకటేశ్వర స్వామి



**చిల్పూర్, నవంబర్28, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి ఆలయంలో 108 బంగారు పద్మాలతో స్వామివారికి పాదపద్మారాధన పూజను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్తీక మాస మంగళవారం పురస్కరించుకొని ఆలయ గర్భగుల్లో స్వామివారి పాదాల వద్ద 108 బంగారు పద్మాలతో తిరుమలలో జరుగు విధంగా ఏర్పాటు చేసి ఆలయ ప్రధానార్చకులు సౌమిత్రి శ్రీ రంగాచార్యులు, బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ ఆధ్వర్యంలో పాద పద్మారాధన పూజలను వేదమంత్రోచరణలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిల్పూర్ మండలంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో స్వామి వారీ సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారిని లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ ప్రతి మంగళవారం స్వామివారికి 108 బంగారు పద్మాలతో అష్టదళ పాదపద్భాధనన పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆమె కోరారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, ఆలయ సిబ్బంది రమేష్, వీరన్న, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ సోనియమ్మకు ఓటు వెయ్యండి

**-డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ**



**హనుమకొండ, నవంబర్ 28, మనం న్యూస్ :** వరంగల్ వెస్ట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తరుపున ప్రచారం అనంతరం పరకాల నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి తరుపున రామకృష్ణ ప్రచారం లో భాగంగా సొంత గ్రామంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వతంత్రం తెచ్చింది, తెలంగాణ ఇచ్చింది, పేదోళ్లను ఆదుకునే పార్టీ దేశాన్ని రాష్ట్రాన్ని అభివృద్ధి లో నడిపించే పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. వరంగల్ వెస్ట్ లో నాయిని రాజేందర్ రెడ్ట్ ని పరకాల లో రేవూరి ప్రకాష్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు. రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు విద్యార్థులకు వృద్దులకు రైతులకు కూలీలకు పెద్ద పీట వేస్తామాన్నారు. విద్యను. వైద్యన్ని అందరికి అనుషుబాటులో ఉంచేలా చేస్తామన్నారు. కాంగ్రెస్ ఇచ్చే గ్యారంటీ కార్డు ను అందరూ ఒక రిజిస్ట్రేషన్ కాగితంలో దాచుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ద్వారానే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతగుంది అన్నారు.

## కాజిపేట 62, 63 వ డివిజన్ ప్రచారంలో నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి



**కాజీపేట, నవంబర్ 28, మనం న్యూస్ :** కాజిపేట 62, 63 వ డివిజన్ లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి తరపున నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమా రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యదిక ఓట్లతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సయ్యద్ విజయశ్రీ రజాలి, జక్కుల రవీందర్ యాదవ్, సీనియర్ నాయకులు సయాద్ రజాలి, మాజీ కార్పొరేటర్ గుంటి కుమార్, అరూరి సాంబయ్య, మహిళా కాంగ్రెస్ నాయకులు టి మానస మధు, డివిజన్ అద్యక్షులు పోగుల సంతోష్, కొండా శివ తదితరులు పాల్గొన్నారు.

# చివరి రోజు ఎన్నికల ప్రచారం రాజకీయ పార్టీల జోరు



**భీమదేవరపల్లి, నవంబర్ 28, మనం న్యూస్ :** భీమదేవరపల్లి మండలంలో ఎన్నికల ప్రచారం చివరి రోజు న కాంగ్రెస్ పార్టీ,బీఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీలు ప్రచారంలో తమ బలాబలాలు నిరూపించుకునేందుకు పోటీ పడ్డాయని చెప్పవచ్చు ఉదయం 11 గంటల నుండి రెండు గంటల వరకు బీఆర్ఎస్ పార్టీ మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం కొరకై అనుమతులు తీసుకున్నాయి గ్రామంలో ఉన్నటువంటి మహిళలు అందరినీ పెద్ద ఎత్తున వాడవాడలా ప్రచారం చేస్తూ బీఆర్ఎస్ పార్టీ హై స్కూల్ నుండి బస్టాండ్ వరకు మహిళలతో పెద్ద ఎత్తున హనుమకొండ జిల్లా జడ్పీ చైర్పర్సన్ మారపల్లి సుధీర్ కుమార్ జెడ్పిటిసి వంగ రవీందర్ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మార్పాటి మహేందర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షుడు శనిగర సదానందం ఎంపీటీసీ లు అప్పని పద్మ బొల్లంపల్లి రమేష్ జక్కుల రాజు గుడికందుల రాజు థకిల్ పాషా రాపల్లి రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.కాంగ్రెస్ పార్టీ పొన్నం ప్రభాకర్ మామ వెంకటనారాయణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రూరల్ బ్యాంకు నుండి బస్టాండ్ వరకు తమ సత్తాను చాటేందుకు పెద్ద ఎత్తున జనాలతో ప్రచార నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రచారంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ శ్రేణులు ఓటర్లను బెదిరింపులకు పాల్పడు తున్నారని పొన్నం ప్రభాకర్ ను గెలిపిస్తే నేను ఇక్కడే ఉండి ఈ ప్రాంత ప్రయోజనాలు మరియు అభివృద్ధిపై పాటు పడతామని హామీ ఇచ్చారు. ఇప్పుడున్న ఎమ్మెల్యే గ్రామంలో ఉండే పెద్ద మనుషులను సర్పంచులను వార్డు మెంబర్లను కనీసం పాత్రికేయలను కూడా గుర్తించలేదని స్థానికంగా ఏదైనా సమస్య ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తే లోకల్ గా ఉండే వాళ్లే చూసుకుంటారని వారి వద్దకు వెళ్లాలని సూచిస్తారని కనీసం వచ్చిన పెద్దమనుషులకు విలువ ఇవ్వరని అటువంటి ఎమ్మెల్యేను ఎన్నుకోవడం మన దురదృష్ట కరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ గుప్తా చిట్టెంపల్లి ఐలయ్య ఉషా కోయిల ప్రకాష్ చిదురాల స్వరూప కోడూరి సరోజన కొలుగూరి రాజు మాడుగుల గోపి జక్కుల ఐలయ్య శ్రీరామోజు సమ్మయ్య సుదర్శన్ రెడ్డి దొండ ఐలయ్య దొంగల వెంకటరాజం మొదలగు వారు పాల్గొన్నారు. బిజెపి ఆధ్వర్యంలో ఒంటిగంట నుంచి మూడు గంటల మధ్య బైక్ లపై ర్యాలి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేశారు. యువకులు పెద్ద ఎత్తున మండలంలో వివిధ గ్రామాలలో బైక్ పై ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో దొంగల కొమురయ్య అంబీర్ కవిత దొంగల వేణు దొంగల రణధీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంతో పాటు కాంగ్రెస్ దుకాణం కూడా ముగిసింది

- **ఇచ్చిన తెలంగాణ కాదు గుంజుకున్న తెలంగాణ**
- **మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్**
- **22 రాష్ట్రాల కంటే తెలంగాణ ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంది**
- **42 పేజీలు 66 అంశాలు 6 సూత్రాలు అంత డొల్ల**



**జనగామ, నవంబర్ 28, మనం ప్రతినిధి :** ఆత్మగౌరవం కోసం బ్రిటిష్ పాలకులను స్వాతంత్ర పోరాట యోధులు తరిమి కొట్టి ఎలాగైతే స్వాతంత్రం సాధించారో అలాగే చంద్రశేఖర రావు ఆంధ్ర పాలకుల చేతిలో కట్టుబడి ఉన్న తెలంగాణను గుంజుకున్నాడు తప్ప ఇచ్చింది కాంగ్రెస్ కాదని బీఆర్ఎస్ నేత పొన్నాల లక్ష్మయ్య అన్నారు. జనగామ జిల్లా కేంద్రంలోని పొన్నాల లక్ష్మయ్య స్వగృహంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 10 సంవత్సరాలలో బిజెపి కాంగ్రెస్ లీడర్లు రాష్ట్ర ప్రజల గూర్చి ఏనాడైనా మాట్లాడారా ఎన్నికలు రాగానే ఆరు సూత్రాల మ్యానిఫెస్టోలతో తెలంగాణ ప్రాంత ప్రజల ఆత్మగౌరాన్ని దెబ్బ తీసే విధంగా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ పాలనలో ఒక లక్ష 61 వేల ఉద్యోగాలను భర్తీ చేసి దాంతో పాటు మరో నలభై వేల మంది ఉద్యోగులను భర్తీ చేసేందుకు ప్రాసెసింగ్ లో ఉందని అన్నారు. దేశంలో 22 రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉండడానికి కేసీఆర్ ఏ కారణమని అన్నారు. దేశంలో అన్ని రాష్ట్రాల కెల్లా తెలంగాణ రాష్ట్రం ఎక్కువ ఆదాయం కలిగి ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ 12 నియోజకవర్గాలలో బీసీలకు అత్యంత ప్రాధాన్యత కల్పించి టికెట్లు ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనిని అన్నారు. బీసీ డిక్లరేషన్ గూర్చి కాంగ్రెస్ పార్టీ లీడర్లకు మాట్లాడే అర్హత లేదని, 40 లక్షల సభ్యత్వాలు అని చెపుతున్న రేవంత్ రెడ్డి భీమాలేని సభ్యత్వాలు చేయించడం సిగ్గుచేటుగా ఉందని అన్నారు. నోటుకు ఓటు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల ను మభ్యపెట్టేందుకు ఆరు సూత్రాలతో వస్తున్నాడని అన్నారు. తెలంగాణ ప్రాంతంలో చారిత్రాత్మక అవసరం కోసం మూడవసారి ముఖ్య మంత్రిగా చంద్రశేఖర రావు పాలించడం పక్కా అని అన్నారు. నాయకులు ధర్మపురి శ్రీనివాస్, చింతకింది మల్లేశం, మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆనాడు 4 గంటల విద్యుత్ నేడు 24 గంటలు



**టేకుమట్ల, నవంబర్ 28, మనం న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాడు 4 గంటల విద్యుత్తు ఇస్తే తెలంగాణ వచ్చిన తర్వాత 24 గంటల విద్యుత్ రైతులకు అందించిన ఘనత కేసీఆర్ ఇదే అన్నారు. మంగళవారం టేకుమట్ల మండలం రామకిష్టాపూర్ (టీ) గ్రామంలో ప్రజా ఆశీర్వాద యాత్రకు విచ్చేసిన భూపాలపల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికి పూల వర్షంతో మహిళలు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టేకుమట్ల కూడలి వద్ద అభ్యర్థి గండ్ర వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ఆనాడు కాంగ్రెస్ హయాంలో రైతుకు 4 గంటల కరెంటు ఇస్తే తెలంగాణ రాష్ట్ర వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కేసిఆర్ కు దక్కుతుంది అని అన్నారు. ఆయన రైతుల సంక్షేమం కోసం 24 గంటలు కరెంటుతోపాటు రైతుబంధు పథకం, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలు అందించారు, మన పిల్లల కోసం గురుకులాలు ప్రవేశపెట్టి కార్పొరేట్ పాఠశాలల దీటుగా ఉచిత విద్యను అందించారు ప్రజల కోసం సేవ చేసే పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. భూ పాలపల్లి లో నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీ కి పంపించాలని కోరారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్ మండల పరిషత్ అధ్యక్షులు రెడ్డి మల్లారెడ్డి జెడ్పిటిసి తిరుపతిరెడ్డి, రామకృష్ణాపూర్ (టీ) సర్పంచ్ గునిగంటి మహేందర్,సర్పంచ్ పాల్గొన్నారు.

# వర్ధన్నపేట నియోజకవర్గంలో పెరిగిన బిజెపి గ్రాఫ్




**వర్ధన్నపేట, నవంబర్ 28, మనం న్యూస్ :** మూడో స్థానం సరిపెట్టుకుంటుందనుకుంటున్నా బిజెపి ఒక్కసారిగా గెలుపు అంచనాలకు మించనుందా అవునా అని అంటున్నాయి. తాజా సర్వేలు వర్ధన్నపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ బిజెపి జిల్లా అధ్యక్షుడిగా బిజెపి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ప్రధాన పార్టీలలో స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు రోడ్‌షో లు పబ్లిక్ మీటింగ్‌ల తో ప్రచారాన్ని కొనసాగిస్తే మాజీ ఎమ్మెల్యే బిజెపి అభ్యర్థి కొండేటి శ్రీధర్ మాత్రం ప్రచారం అంటే మైకులు పట్టుకొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడడమే కాకుండా ప్రజల వద్దకే వెళ్లి ఓట్లు అడగాలని ఓ మార్గాన్ని ఏర్పాటు చేసుకొని నియోజకవర్గంలో భార్య, కూతురు, కుమారులతో విస్తృతంగా ప్రచారం చేస్తూ తన మన భేదం లేకుండా ఈ పార్టీ, ఆ పార్టీ అని విభేదించకుండా నియోజకవర్గంలో ఉన్న గ్రామ పంచాయతీ, తండాలు, మున్సిపాలిటీలోని వార్డ్ వారిగా, గ్రేటర్ వరంగల్ డివిజన లలో ప్రతి గడపకు వెళ్లి ఓటర్ మహాశయులను కలిసి కేంద్ర ప్రభుత్వం ఇచ్చి నిధులు, పథకాలను వివరిస్తూ రాష్ట్ర బిజెపి పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్తూ ఓటర్ మహాశయులకు అర్థం చెపిస్తూ బిజెపి గ్రాఫ్ ను నియోజకవర్గం పెంచుకుంటూ అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీకి దీటుగా తయారయ్యాడు. నవంబర్ 30 న కమలం పువ్వు కి ఓటు వేసి తనను గెలిపించాలంటూ గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాను చేసిన అభివృద్ధిపై ప్రజలకు వివరించడమే కాకుండా గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా నిత్యం అందుబాటులో ఉంటానని ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తానని రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వం మన రాష్ట్రానికి కాబోయేది బీసీ సీఎం అనే నినాదంతో ప్రజల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు కొండేటి శ్రీధర్ అనూహ్యంగా గెలుపు పై అంచనాలు పెరిగాయి దీనికి కారణం ప్రజల్లో కొండేటి శ్రీధర్ పై ఉన్న మంచి అభిప్రాయం పేదోడు ప్రతి ఒక్కరితో ఇట్టే కలిసి పోతాడు ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తారని ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తపరుస్తున్నారు. కొండేటి శ్రీధర్ పై వ్యక్తిగతంగా మంచి అభిప్రాయం ఏర్పడడంతో ప్రజలకు బిజెపి పార్టీ గెలిస్తే బీసీ సీఎం ఖాయం అనే నమ్మకం ఏర్పడుతుంది. బిజెపి స్థానిక నాయకత్వం ఈ పెరిగిన గ్రాఫ్ ను ఒడిసి పట్టుకొని గెలుపు దిశగా ప్రయాణిస్తుందా ఒకవేళ బిజెపికి గణనీయంగా ఓట్లు పెరిగితే బిఆర్ఎస్ కాంగ్రెస్ కు తీవ్ర నష్టమేనని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాలలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన



**హసన్‌పర్తి, నవంబర్ 28, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండలంలోని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 65 వ డివిజన్ ఎల్లాపూర్ శివారులో గల ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాలలో మంగళవారం ఓటు హక్కు వినియోగం పై పాఠశాల యజమాన్యం విద్యార్థులతో అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ సిహెచ్ భగవాన్ రెడ్డి, పాఠశాల డైరెక్టర్ సిహెచ్ హారిక రెడ్డి మాట్లాడుతూ ఓటర్లు నోటుకు ఓటును అమ్ముకోవద్దని ప్రజలకు సేవ చేసే సరియైన నాయకున్ని ఎన్నుకోవాలని తెలిపారు. ఓటు అనే ఆయుధం భవిష్యత్ తరాలకి పూలబాటని రాష్ట్ర భవిష్యత్తును మారుస్తుందని అన్నారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు తలొగకుండా గురికాకుండా కుల, మత, వర్గ, విభేదాలు చూపకుండా ప్రజలు సరి అయిన అవగాహన తెచ్చుకొని ఒక మంచి నాయకత్వపు లక్షణాలున్న నాయకున్ని ఎన్నుకొని అభివృద్ధి జరిగేలా చూసుకోవాలని తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు తమ సామాజిక బాధ్యతగా రాష్ట్రంలో నవంబర్ 30 న జరగబోయే అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా ఓటు హక్కును వినియోగించుకునే విధానం గురించి బ్యాలెట్ బాక్సులు ఈవీఎం మిషిన్లకు మధ్య అవి పనిచేసే విధానాన్ని తెలియజేస్తూ కళ్ళకు కట్టినట్టు అవగాహన కల్పించినట్లు కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వాసుదేవా రెడ్డి, స్వప్న, కళ్యాణి, సారంగపాణి, సింధు, అశోక్ రెడ్డి, రామ్ కుమార్, వెంకటేష్, శశి కుమార్, హరికుమార్, రూపాదేవి, శ్రీకాంత్, శ్వేత, ప్రశాంత్, శ్వేతా, అవినాష్, రాకేష్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన హసన్‌పర్తి ముదిరాజ్ సంఘం నాయకులు



**హసన్‌పర్తి, నవంబర్ 28, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండల కేంద్రానికి చెందిన పలువురు ముదిరాజ్ సంఘం నాయకులు మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66 వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు సమక్షంలో బిజెపి కార్యాలయంలో కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ బీసీ ముఖ్యమంత్రి కి మద్దతు తెలుపుతూ ఈటల రాజేందర్ పిలుపుమేరకు బిజెపిలో చేరామని తెలిపారు. రాష్ట్రంలో బిజెపి సర్కార్ బీసీ ముఖ్యమంత్రి కావడానికి పార్టీలో సేవలందిస్తామని తెలిపారు. పార్టీలో చేరిన ముదిరాజ్ నాయకులు జిల్లా మత్స్యపారిశ్రామిక సంఘం ఉపాధ్యక్షులు పెద్దమ్మ నాగరాజు హసన్‌పర్తి ముదిరాజు సంఘం ఉపాధ్యక్షులు పిట్టల జితేందర్, డైరెక్టర్ శీలం బిక్షపతి, ఉపేందర్, సంగినేని వీరేశం, పెద్దమ్మ సుధాకర్, వెంగళ రాజ్‌కుమార్ ,గోనెల ఉపేందర్, వెంగళ రాజేందర్, వెంగళ సాంబయ్య, పెద్దమ్మ కుమారస్వామి, శీలం శివకుమార్, దాసరి రాజు, వెంగల శ్రీనివాస్, తదితరులు బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మారపల్లి రామచంద్రారెడ్డి, వరంగల్ పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపల్లి కుమారస్వామి, తాళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ప్రచారం



**వర్ధన్నపేట, నవంబర్ 28, మనం న్యూస్ :** వర్ధన్నపేట పట్టణంలోని 11 వ డివిజన్ లో వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను గుర్తు చేస్తూ, నూతన మానిఫెస్టో ద్వారా భవిష్యత్తులో అందబోయే సంక్షేమ పథకాలను, నమూనా బ్యాలెట్ వివరిస్తూ వారి అమూల్యమైన ఓటును కారు గుర్తుపై వేసి వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆరూరి రమేశ్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించగలరని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో అన్నమనేని మోహన్ రావు, సిలివెరు కుమారస్వామి, మడిషెట్టి లక్ష్మణ్, సిలివేరు రాజు, రామగిరి ప్రశాంత్, తోట శ్రీనివాస్, పులి సత్యనారాయణ, బొంపెల్లి వెంకటేశ్వర రావు, ఆకుల కమలాకర్, చిదిరాల రమేష్, ఆకుల రాంచందర్, మైసా వీరేందర్, ఎడ్ల మల్లికార్జున్, మహమ్మద్ సొహెల్, బండి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనను ప్రతి ఒక్కరూ పాటించాలి

**-హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం**

**-ఎస్సై తోట మహేందర్, సిద్ధార్థ విద్యా సంస్థల చైర్మెన్ కంది గోపాల్ రెడ్డి**



**చెన్నారావుపేట, నవంబర్ 28, మనం న్యూస్ :** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చెన్నారావుపేట ఎస్సై తోట మహేందర్, సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మెన్ కంది గోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సిద్ధార్థ గురుకుల పాఠశాల లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల పై హెల్మెట్ ను చూపిస్తూ అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ ను ధరించాలి అన్నారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు హెల్మెట్ ప్రాముఖ్యత తెలియజేయాలని వారు సూచించారు. అనంతరం విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పై పాట రూపంలో ప్రదర్శన నిర్వహించారు. అలాగే విద్యార్థులు మాకు పోలింగ్ ను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అండేం కరుణాకర్ రెడ్డి, మేడి రమేష్ గౌడ్, జున్నుతుల కవిత, బొజ్జ స్వప్న , కుండె రోజా, పి కవిత, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

**-సిద్ధార్థ స్కూల్ హెచ్ఎమ్ అండెం కర్ణాకర్ రెడ్డి**

**చెన్నారావుపేట, నవంబర్ 28, మనం న్యూస్ :** విద్యార్థులు చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని సిద్ధార్థ ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సిద్ధార్థ హై స్కూల్లో విద్యార్థులకు రెండు రోజులపాటు నిర్వహించే స్పోర్ట్స్ డే ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో తోడ్పడతాయి అన్నారు. క్రీడలతో స్నేహభావం పెరుగుతుందని, ప్రతి విద్యార్థి చదువులతోపాటు క్రీడలు అవసరమే అన్నారు. మేడి రమేష్ గౌడ్, పిఈటిలు పొన్నం రమేష్, ఆరే రాజు, అల్లంనేని రవి. తదితరులు పాల్గొన్నారు.

# గన్‌పూర్‌లో ఘనంగా కడియం ప్రచారం



**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 28, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ మండలంలోని శివునిపల్లి, తాటికొండ నమిలికొండ ఘన్పూర్ మండల కేంద్రంలో కడియం శ్రీహరి గెలుపు కోసం పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. శివునిపల్లి గ్రామంలో జరిగిన ర్యాలీ కడియం శ్రీహరి హాజరై స్థానిక బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వివేకానంద సెంటర్లో మాట్లాడారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ బూర్ల లతా శంకర్ తోట సత్యం ఎంపీటీసీ రాజు గ్రామ శాఖ అధ్యక్షులు బాలరాజు వార్షి కృష్ణారావు ఉమాశంకర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ స్వాతి కుమార్ పాల్గొన్నారు. తాటికొండ గ్రామంలో జరిగిన ర్యాలీలో సర్పంచ్ ఉమా. ఎంపీటీసీ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి రైతు కోఆర్డినేటర్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్రీనివాస్ మాజీ సర్పంచ్ ఉప సర్పంచ్ రాములు డ్రైవర్ వెంకటయ్య సత్తయ్య రాజు వెంకటేశ్వర్లు లతోపాటు పలువురు వార్డు మెంబర్లు నాయకులు పాల్గొన్నారు.నమిలికొండ గ్రామంలో జరిగిన ర్యాలీలో ఎంపీటీసీ రజాక్ యాదవ్ సర్పంచ్ ఉప సర్పంచ్ డాక్టర్ సంపత్. గ్రామ శాఖ అధ్యక్షులు మరియు రైతుకు అర్చన వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ మాజీ ఎంపీటీసీ పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో శివాజీ సెంటర్ నుండి పెద్ద ఎత్తున ర్యాలీ బస్ స్టాండ్ పాత బస్టాండు గాంధీ చౌరస్తా మీదుగా ర్యాలీ బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్దకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ పూలమాల వేశారు పట్టణంలోని అన్ని కుల సంఘాల నాయకులు వ్యాపారస్తులు వివిధ వర్గాల వ్యాపారస్తులు పెద్ద ఎత్తున పాల్గొని కడియం శ్రీహరికి మద్దతు తెలిపారు ఈ సభలో కడియం శ్రీహరి మాట్లాడుతూ రామన్న ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గతంలో చేసిన అభివృద్ధిని గుర్తు చేసుకొని మరింత అభివృద్ధి చెందాలంటే భారత రాష్ట్ర సమితి అభ్యర్థి కడియం శ్రీహరి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాను ఘనపూర్ రిజర్వాయర్ను పర్యటక కేంద్రంగా చేస్తాను అదేవిధంగా 500 గృహాలు కేవలం గనుకలు పట్టణాలకు అందజేస్తాను ప్రభుత్వ భవనాలు లేక ప్రైవేటు భవనంలో ఉంటున్నటువంటి కార్యాలయాలకు పూర్తి చేస్తాను ఓటేసే ముందు ఆలోచించండి ఓటు ఎవరికి వేయాలో మరొక్కసారి ఆలోచిస్తే రానున్న ఐదు సంవత్సరాలలో అభివృద్ధి చేసుకుంటారా మళ్లీ వెనుక పడతామా అంటూ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సిహెచ్ నరేందర్ రెడ్డిబెలితే వెంకన్న చేపూరి వినోద్ ఎంపీటీసీలు కన్ను నరసింహులు రాజు స్థానిక సర్పంచ్ సురేష్ కుమార్ ఆకుల కుమార్ గట్టు రమేష్ మాజీ సర్పంచి రాజయ్య బక్క నాగరాజు. పట్టణ అధ్యక్షులు రాజు మాజీ ఎంపీటీసీ ఉపేందర్ నీల గట్టయ్య మాజీ సర్పంచ్ ప్రభాకర్ ఎండి యాకుబ్ పాషా వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి శంకర్ రజాక్ యాదవ్. బోసు ఐలయ్య తాటికొండ మధు ఏదునూరి డాబర్ రమేష్. బంగ్లా శ్రీనివాస్. లతోపాటు మహిళలు నాయకులు మీ దగ్గర గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్ షో నిర్వహించిన భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి పర్వత సతీష్‌కుమార్



**జనగామ టౌన్, నవంబర్ 28, మనం న్యూస్ :** భారత చైతన్య యువజన పార్టీ అభ్యర్థి పర్వత సతీష్ కుమార్ జనగామ బస్టాండ్ నుంచి చౌరస్తా మొదలుకొని నెహ్రూ పార్క్ నుండి శామీర్‌పేట వరకు రోడ్ షో నిర్వహించడం జరిగింది. మహిళలు పురుషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేసినందుకు పేరుపేరునా అన్నదమ్ములకు అక్కచెల్లెళ్లకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ఆఖరి ప్రచారం నాలుగున్నర గంటలకు మన నర్మెట్ట మండలంలోని మల్కపేట గ్రామంలో ముగించడం జరిగింది. ఇన్ని రోజులు నాతో పాటు ఉండి నా బంధువులు గాని నా జనగామ నియోజకవర్గంలో ఉన్నటువంటి మిత్రులు సోదరీ సోదరులందరికీ కూడా మరొకసారి ప్రత్యేక ధన్యవాదాలు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. జైహింద్ జై భారత చైతన్య యువజన పార్టీ జాతీయ అధ్యక్షుడు రామచందర్ యాదవ్, మల్లికార్జున యాదవ్, రాంకీ, ఇక్కడ విచ్చేసినటువంటి నాతోటి గత పది రోజులుగా నాతో ఉండి నన్ను ముందుకు నడిపించినటువంటి బత్తుల రామ్ నర్సయ్య, అచ్చంపేట అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వచ్చిన గోలి హరిప్రసాద్, ఆది సంజీవ జోడే సంపత్, ప్రింట్ మీడియా మిత్రులకు, ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, పోలీస్ శాఖ వారికి, ఎలక్షన్ డిపార్ట్‌మెంట్ వారికి, గ్రామం శాఖ వారికి, మున్సిపాలిటీ శాఖ వారికి, పెద్దలు హిందూ బీసీ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు భక్తుల సిద్దేశ్వర, సామాజిక న్యాయ సేవ సంస్థ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్, మహేష్ గౌడ్, మహిళలకు నా ప్రత్యేక నమస్కారాలు తెలియజేస్తూ జైహింద్ జై జనగామ గెలుపుతో మళ్ళీ మీ ముందుకు వచ్చి ఎల్లవేళలా మీకు సహాయ సహకారాలు అందించడానికి నేను ముందుంటానని మొదట్లో ఇదే మాట చెప్పినాను గెలిచిన తర్వాత కూడా ఇదే రకంగా ఇదే మాటతో నిలబడి ఉంటాను దయచేసి జనగామ నియోజకవర్గంలో ఉన్నటువంటి నాన్నదమ్ములు అక్కచెల్లలు చెరుకు రైతు గుర్తుపై ఓటు వేసి నన్ను ఆశీర్వదించగలరని మనసారా కోరుకుంటున్నానన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల బైక్ ర్యాలీ



**రఘునాథపల్లి, నవంబర్ 28, మనం న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలోని బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యకర్తలు నాయకులు బిఆర్ఎస్ జిందాబాద్ అంటూ నినాదాలు తీస్తూ గల్లి గల్లి తిరుగుతూ బైక్ ర్యాలీని కొనసాగించారు. ఈ సందర్భంగా రైతు బంధు సమితి సభ్యులు మారుజోడు రాంబాబు, మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ 30వ తారీకు జరగబోయే అసెంబ్లీ ఎలక్షన్లలో బిఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పోకల శివకుమార్, మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్య గౌడ్, జిల్లా నాయకులు గూడ కిరణ్, బిర్రు మధు, ద్యావరా యాకయ్య, మాజీ ఎంపీపీ దాసరి అనిత బుగ్గయ్య, నామాల బుచ్చయ్య, దుబ్బాక నాగేష్ గౌడ్, కుర్ర కమలాకర్ గౌడ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి చూపి ఓటు వేయవచ్చు

**- కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని పి ప్రావీణ్య**

**-ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి**



**వరంగల్, నవంబర్ 28, మనం ప్రతినిధి :** ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు) లేకుంటే 12 రకాల ప్రత్యామ్నాయ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకదానిని చూపి తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఎలక్షన్ కమీషన్ కల్పించిందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని అధికారిని పి ప్రావీణ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎపిక్ కార్డు లేని వాళ్లు ఆధార్ కార్డు, ఎంజిఎన్ఆర్ ఇజిఎ జాబ్ కార్డు, బ్యాంకు, పోస్ట్ ఆఫీస్ వారిచే జారీ చేసిన పాస్ పుస్తకాలు, కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన ఆరోగ్య భీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, ఎన్‌పిఆర్ కింద ఆర్‌జిఐ జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్ పోర్ట్, ఫోటో తో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పిఎస్ యు లు, పబ్లిక్ లిమిటెడ్ సంస్థల ఉద్యోగులకు ఫోటోతో జారీ చేసిన ఐడి కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసిన ఐడి కార్డు, ప్రత్యేక వైకల్యం ఐడి కార్డు (యుడిఐడి) లలో ఏదో ఒకదానితో ఓటు వేయవచ్చున్నారు.

# పోలింగ్ పర్సనల్, మైక్రో అబ్జర్వర్ల మూడవ ర్యాండమైజేషన్ పూర్తి

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావీణ్య**

**వరంగల్, నవంబర్ 28, మనం ప్రతినిధి :** వరంగల్ జిల్లాకు సంబంధించి పోలింగ్ పర్సనల్, మైక్రో అబ్జర్వర్ల మూడవ ర్యాండమైజేషన్ పూర్తయిందని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావీణ్య పేర్కొన్నారు. శాసనసభ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి పి ప్రావీణ్య, జనరల్ అబ్జర్వర్ షణ్ముగ రాజన్ సమక్షంలో జిల్లాలోని నర్సంపేట, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజక వర్గాలకు పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లను మూడవ మరియు తుది విడత ర్యాండమైజెషన్ ప్రక్రియ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో ఏఓ శ్రీకాంత్, ఎన్ఐసీ ఆఫీసర్ అప్పి రెడ్డి, ఎలక్షన్స్ సూపరిండెంట్ విశ్వ నారాయణ తదితరులు పాల్గొన్నారు.





## పోలింగ్ విధులను పకడ్బందిగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి**
**-నవంబర్ 29 న డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ద్వారా పోలింగ్ మెటీరియల్ పంపిణీ.**
**-సెక్టార్ అధికారులు సకాలంలో పోలింగ్ నివేదికలు జరిగేలా చర్యలు.**
**-డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించాలి.**
**-డిగ్రీ కళాశాల లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం లో ఏర్పాట్ల పరిశీలన జిల్లా కలెక్టర్.**



**ములుగు, నవంబర్ 28, మనం న్యూస్ :** అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం డిగ్రీ కళాశాల లో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం లో డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ను పరిశీలించి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని, పోలింగ్ సిబ్బంది కోసం త్రాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్, ఫస్ట్ ఎయిడ్ తో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, పోలింగ్ సిబ్బంది కి మంచి భోజన వసతులు కల్పించాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఈవిఎం యంత్రాలు, పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో ర్యాండమైజేషన్ ప్రక్రియ ప్రకారం పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవిఎం యంత్రాలను సరి చూసి అందజేయాలని కలెక్టర్ తెలిపారు. రిజర్వ్ పోలింగ్ సామాగ్రి, ఈవిఎం యంత్రాల సెక్టార్ అధికారుల వద్ద ఉంటాయని, పోలింగ్ సమయంలో సమస్యలు ఎదురైతే వెంటనే సెక్టార్ అధికారులు రిజర్వ్ ఈవిఎం యంత్రాలతో భర్తీ చేయాలని అన్నారు. పోలింగ్ నాడు సెక్టార్ అధికారులు ప్రైవేట్ వాహనాల్లో ఈవిఎం యంత్రాల, పోలింగ్ సామాగ్రి తరలించడానికి వీలు లేదని, ప్రభుత్వ వాహనాల్లో పోలీస్ భద్రత మధ్య సెక్టార్ అధికారులు పని చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం నుండి మాక్ పోలింగ్ నివేదిక, పోలింగ్ ప్రారంభం నివేదిక, ప్రతి 2 గంటలకు పోలింగ్ శాతం వివరాలను సకాలంలో అందజేసేలా సెక్టార్ అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.పోలింగ్ ప్రారంభం కంటే ముందు తప్పనిసరిగా కంట్రోల్ యూనిట్ వద్ద మాక్ పోల్ వివరాలు క్లియర్ చేయాలని, వివి ప్యాట్ స్లిప్పులను బ్లాక్ కవర్ లో సీజ్ చేయాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత కంట్రోల్ యూనిట్ లో నమోదైన మొత్తం ఓట్ల వివరాలను 17 ఏ రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. పోలింగ్ అనంతరం పోలైన ఈవీఎం యంత్రాలు, ఇతర పోలింగ్ సామాగ్రి, నివేదికలను రిసెప్షన్ కేంద్రంలో అందజేయాలని, రిసెప్షన్ కేంద్రంలో పోలింగ్ కేంద్రాల వారిగా కౌంటర్లు ఏర్పాటు చేయాలని, ఇక్కడ అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి అంకిత్, అదనపు కలెక్టర్ డి వేణు గోపాల్, ఆర్డిఓకే సత్య పాల్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ



**ములుగు, నవంబర్ 28, మనం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంగళవారం ఢిల్లీ నుంచి సీనియర్ డిప్యూటీ ఎన్నికల కమీషనర్ నితీశ్ వ్యాస్ నిర్వహించిన వీడియో సమావేశంలో జిల్లా కలెక్టరేట్ నుండి విసి లో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ గౌష్ ఆలం పాల్గొన్నారు.

# అటు ఇటు చూడొద్దు.. ఆగం కావొద్దు

**-చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్**



మొగుళ్లపల్లి, నవంబర్ 28, మనం న్యూస్ : అటు ఇటు చూడొద్దు..ఆగం కావొద్దు..అభివృద్ధి చేసిన మన ప్రియతమ నేత గండ్ర వెంకట రమణారెడ్డి కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని చిట్యాల ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్ భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. కాంగ్రెస్ గెలిస్తే కారు చీకట్లేనని, రైతులకు కరెంటు కష్టాలు తప్పవన్నారు. కాంగ్రెస్ లో ఆరు గ్యారంటీలు కాదు కానీ..అరడజన్ మంది ముఖ్యమంత్రి పీఠం కోసం కొట్టుకుంటున్నారన్నారు. కరోనా కష్టకాలంలో సైతం ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబంధు ఇచ్చి రైతులను ఆదుకున్నాడని గుర్తు చేశారు. కాంగ్రెస్ వాళ్లకు కుక్కల కొట్లాట తప్ప..ప్రజల సంక్షేమం పట్టదు అన్నారు. కర్ణాటక ప్రజలు 5 గ్యారంటీలను నమ్మి ఓటేస్తే.. కరెంటు రాక రైతులు ఇబ్బంది పడుతున్నారని, విద్యార్థులకు స్కాలర్షిప్ లు రాక చదువులు మానివేసే పరిస్థితి ఏర్పడిందని, అనేక సమస్యలతో కర్ణాటక ప్రజలు తల్లడిల్లుతుంటే..తెలంగాణలో ఓట్లు రాగానే ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, డీకే శివకుమార్ లాంటి నాయకులు వచ్చి ఆచరణలో సాధ్యం కానీ హామీలను గుప్పిస్తూ..తెలంగాణ ప్రజానీకాన్ని మరోసారి మోసం చేసేందుకు వచ్చే ఈ నాయకులకు ఎద్దెరుకన, ఎవుసం ఎరుకన..ఎన్నికలు అయిపోగానే ఢిల్లీకి వెళ్లిపోయే వారిని చూసి మోసపోవద్దని, తెలంగాణ రాష్ట్రానికి రక్షణ కవచంలా ఉంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనే తెలంగాణ ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లాలంటే ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన నియోజకవర్గ ప్రజలను కోరారు.

# నవంబర్ 30న పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం

**-ములుగు రిటర్నింగ్ అధికారి అంకిత్**
**-నవంబర్ 28 సాయంత్రం 4 గంటల నుండి 48 గంటల పాటు సైలెన్స్ పీరియడ్.**
**-సైలెన్స్ పీరియడ్ లో ఎన్నికల ప్రచారం, మద్యం షాపుల మూసివేత**
**-సైలెన్స్ పిరియడ్ లో ఎలాంటి సర్వేలు, ఎన్నికల సంబంధించిన వార్తలు ప్రచురించడానికి వీలు లేదు**
**-నవంబర్ 29, 30 తేదీల్లో పత్రికలలో జారీ చేసే ఎన్నికల సంబంధిత ప్రకటనలకు జిల్లా కేంద్రంలో ఉన్న ఎంసిఎంసి అనుమతి తప్పనిసరి.**
**-నవంబర్ 29 న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం ద్వారా పోలింగ్ మెటీరియల్ తరలింపు.**
**-పోలింగ్ నిర్వహణపై పత్రికా సమావేశం నిర్వహించిన ములుగు రిటర్నింగ్ అధికారి అంకిత్**



**ములుగు, నవంబర్ 28, మనం న్యూస్ :** నవంబర్ 30 న ములుగు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో పోలింగ్ నిర్వహణకు సర్వం సిద్ధం చేశామని ములుగు రిటర్నింగ్ అధికారి అంకిత్ అన్నారు. మంగళవారం ములుగు ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారి అంకిత్ పత్రికా సమావేశం నిర్వహించారు. ములుగు రిటర్నింగ్ అధికారి రిటర్నింగ్ మాట్లాడుతూ, నవంబర్ 28 న సాయంత్రం 4 గంటలకు ఎన్నికల ప్రచార గడువు ముగిస్తుందని, ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ములుగు నియోజక వర్గంలో పోలింగ్ ముగింపు సమయానికి 48 గంటల ముందు నుంచి అనగా నవంబర్ 28 సాయంత్రం 4 గంటల నుంచి సైలెన్స్ పీరియడ్ పాటించాలని తెలిపారు. స్థానికేతరులు నియోజకవర్గం విడిచి వెళ్లి పోవాలని, హోటళ్లలో, ఫంక్షన్ హాల్ లో ఉండి ఓటర్లను ప్రభావితం చేయాలని చూస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సైలెన్స్ పీరియడ్ 48 గంటల వరకు మద్యం షాపులు మూసి వేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. సైలెన్స్ పిరియడ్ లో ఎలాంటి సర్వేలు, ఒపీనియన్ పోల్స్, నాయకుల ఇంటర్వ్యూ, ఎన్నికల చర్యలు, ఫలితాలను ప్రభావితం చేసే వార్తలను మీడియాలో ప్రసారం చేయడానికి వీలులేదని, నవంబర్ 29, 30 న పత్రికలలో ఎన్నికలకు సంబంధించిన ప్రకటనల జారీ కోసం ముందస్తుగా జిల్లా కేంద్రంలోని ఎంసిఎంసి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. నవంబర్ 29న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి అప్పగించి పోలింగ్ కేంద్రాలకు తరలిస్తామని, పోలింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించామని, అవసరమైన మేర సెక్టార్ అధికారులను నియమించామని అన్నారు. నవంబర్ 30 న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని, పోలింగ్ అనంతరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన రిసెప్షన్ కేంద్రానికి పోలింగ్ సిబ్బంది, ఈవిఎం యంత్రాలు, వివి ప్యాట్ లను తరలిస్తారని, నవంబర్ 30 న రాత్రి సమయంలో పోలీస్ ఎస్కార్ట్ తో కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూమ్ కు ఈవీఎం యంత్రాలు, వివి ప్యాట్లను తరలించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన మేర భద్రత ఏర్పాట్లు చేశామని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా క్షేత్రస్థాయిలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్వెలెన్స్ బృందాలు, వీడియో సర్వేలెన్సు బృందాలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహిస్తున్నాయని అన్నారు. ములుగు పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు అవసరమైన వసతులు కల్పించడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ర్యాంపులు ఏర్పాటు చేశామని, త్రాగునీటి సౌకర్యం, ఓటరు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 146 మంది వృద్ధులు, దివ్యాంగుల ఓట్లు ఇంటి నుంచి సేకరించామని అన్నారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 209 లోకేషన్లలో 303 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వీటిలో 98 క్రిటికల్, 83 లెఫ్ట్ వింగ్ ఎక్స్ట్రీమిజమ్ పోలింగ్ కేంద్రాలు గుర్తించామని అక్కడ ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు వల్నరబుల్ పోలింగ్ కేంద్రాలు లేవని అన్నారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం సజావుగా పోలింగ్ నిర్వహించేందుకు పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలు సహకారం అందించాలని ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.